క్లుప్తంగా

మట్టి గణపతులనే పూజించాలి



మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్: మట్టి గణపతులను పూజించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ (టీఎస్‌ఎఫ్‌డీసీ) చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆదివారం గజ్వేల్‌లోని సీఎం మినీ క్యాంపు కార్యాలయం ఆవరణలో పలువురికి మట్టి గణపతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు నవాజ్‌మీరా, కుమ్మరి సంఘం అధ్యక్షుడు బాబు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

గజ్వేల్‌రూరల్: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జగదీశ్వర్‌యాదవ్ అన్నారు. పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం కబడ్డీ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడారంగానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఈసందర్భంగా నూతన కమిటీ సభ్యులను సన్మానించి అభినందించారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించాలి

మిరుదొడ్డి(దుబ్బాక): భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ అన్నారు. డీబీఎఫ్, ఆర్‌ఎంఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన సామాజిక పరివర్తన పాదయాత్ర ఆదివారం మండల పరిధిలోని అందెకు చేరుకుంది. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీసీసీ జిల్లా కో ఆర్డినేటర్ నూకూరి ప్రవీణ్, ఆర్‌ఎంఎస్ నాయకుడు కుమార్, వేణు, సురేందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల రెవెన్యూ డివిజన్ చేయాలంటూ జేఏసీ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద చేపట్టిన దీక్షలు కొనసాగుతున్నాయి. దీక్ష 7వ రోజుకు చేరుకోగా ఆదివారం దీక్షలో కొమురవెల్లి మండలం రాంసాగర్‌కి చెందిన జేఏసీ నాయకులు తాడూరి రవీందర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, బోయిని మల్లేశం, మల్లేశం, తాడురి నరేష్, దాసరి మహేష్ కూర్చున్నారు. జేఏసీ చైర్మన్ రామగల్ల పరమేశ్వర్, కో చైర్మన్ ఆగం రెడ్డి దీక్ష ప్రారంభించారు. దీక్షకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూమిగారి మనోహర్, బీఆర్‌ఎస్ నాయకుడు కందుకూరి సిద్దిలింగం, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, మాజీ జెడ్పీటీసీ దాసరి కళావతి, మానవత యువజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు అంబటి అంజయ్య, సీపీఐ మండల సహాయ కార్యదర్శి బండారి సిద్దయ్య సంఘీభావం తెలిపారు.

'బైరాన్‌పల్లిని పర్యాటక కేంద్రంగా చేయాలి'

మద్దూరు(హుస్నాబాద్): రజాకార్లకు వ్యతిరేకంగా ఎదురొడ్డి పోరాడిన బైరాన్‌పల్లి గ్రామాన్ని కేంద్ర ప్రభుత్వం పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, మద్దూరు మాజీ జెడ్పీటీసీ జల్లి సిద్దయ్య డిమాండ్ చేశారు. ఆదివారం దూళ్మిట్ట మండలంలోని బైరాన్‌పల్లిలో బురుజు, అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

బెజ్జంకి(సిద్దిపేట): పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని ముత్తన్నపేటలో రూ. 1.30 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నివర్గాల ప్రజల అవసరాలను సీఎం కేసీఆర్ గుర్తించి దేశంలో ఎక్కడా లేని పథకాలను సైతం అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి గ్రామంలో రోడ్లు, భవనాలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు నిర్మించారని చెప్పారు. ఎన్నికల ముందు వచ్చే పార్టీలను, నాయకులను నమ్మవద్దని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ లింగాల నిర్మల, జెడ్పీటీసీ కనగండ్ల కవిత, ఎంపీడీఓ రాము, ఏఎంసీ చైర్మన్ కచ్చు చంద్రకళ, మండల పార్టీ అధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి, సర్పంచ్, ఎంపీటీసీలు కనగండ్ల రాజేశం, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పూజారి మృతి

కొండపాక(గజ్వేల్): మండల పరిధిలోని దుద్దెడ రుక్మిణీ సమేత వేణుగోపాలస్వామి దేవాలయ పూజారి లక్ష్మణాచారి ఆదివారం ఆకస్మికంగా మృతి చెందారు. పూజారి మృతికి పలువురు సంతాపం తెలిపారు.



హుస్నాబాద్: జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత



గజ్వేల్‌లోని సీఎం మినీ క్యాంపు కార్యాలయం వద్ద..



నంగునూరు: జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ అరుణాదేవి తదితరులు

ఊరూరా సమైక్యతా దినోత్సవం

జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. నాటి వీరయోధుల పోరాట స్ఫూర్తిని గుర్తు చేశారు.



దుబ్బాకటౌన్: జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత



హుస్నాబాద్‌రూరల్: ఐఓసీ సముదాయంలో..



చిన్నకోడూరులో..



చేర్యాల: జెండాకు వందనం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ స్వరూపరాణి తదితరులు



మిరుదొడ్డిలో..

ఘనంగా విశ్వకర్మ జయంతి

విశ్వకర్మ జయంతిని ఆదివారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రజలు విశ్వకర్మ చూపిన మార్గంలో పయనించాలని వక్తలు పిలుపునిచ్చారు.



సిద్దిపేట పట్టణంలో విశ్వకర్మ జయంతిని నిర్వహిస్తున్న నాయకులు



కుకునూరుపల్లిలో..



దుబ్బాకలో..



పాలమాకులలో..



లద్నూరులో..

స్వచ్ఛత.. అందరి బాధ్యత

సిద్దిపేటజోన్: స్వచ్ఛ సిద్దిపేట బాధ్యత అందరిదని మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, కమిషనర్ సంపత్ అన్నారు. ఆదివారం కోమటిచెరువుపై ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0లో భాగంగా చెత్తను ఏరివేశారు. చెరువు వద్ద ఉండే చెత్త చెదారం తొలగించి గడ్డి, పిచ్చి మొక్కలు తొలగించారు. చెత్త రహిత పట్టణంగా మార్చుదామని సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ మల్లికార్జున్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సిద్దిపేట పట్టణంలో చెత్తను సేకరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల తదితరులు

చేర్యాలలో అవగాహన ర్యాలీ

చేర్యాల(సిద్దిపేట): పట్టణకేంద్రంలో ఆదివారం ఇండియన్ స్వచ్ఛతా లీగ్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణి ప్రారంభించారు. గాంధీ చౌక్ నుంచి బాలాజీ థియేటర్ వరకు సాగిన ర్యాలీలో పట్టణ ప్రజలతో పాటు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కట్కూర్‌లో 'స్వచ్ఛతా హీ సేవా'

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని కట్కూర్‌లో పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు ఆదివారం 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా రోడ్లను ఊడ్చి శుభ్రం చేశారు.

ఆదర్శంగా తీర్చిదిద్దుదాం..

దుబ్బాకటౌన్: దుబ్బాక మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా అభివృద్ధి చేసుకుందామని మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత అన్నారు. ఆదివారం స్వచ్ఛ సర్వేక్షణ్– స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలో రోడ్లను మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత, ఎంపీపీ కొత్త పుష్పలత, కమిషనర్ గణేష్‌రెడ్డి, కౌన్సిలర్లు ఊడ్చారు. అనంతరం పట్టణంలో ర్యాలీని చేపట్టి తెలంగాణ తల్లి చౌరస్తాలో మానవహారం నిర్వహించారు.

సంక్షిప్త వార్తలు

■ కోతులను అరికట్టండి

చేర్యాల(సిద్దిపేట): పట్టణ కేంద్రంలో కోతుల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదివారం పట్టణ పరిధిలోని శ్రీనగర్, వాసవీనగర్ వాసులు మున్సిపల్ కమిషనర్ రాజేంద్రకుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణికి వినతిపత్రం అందించారు.

■ సంత ప్రారంభం

మద్దూరు(హుస్నాబాద్): దూళ్మిట్ట మండల కేంద్రంలోని సంతను సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణుగోపాల్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పోతురాజు మధు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

■ సన్మానం

దుబ్బాక: దుబ్బాక మసీద్ కమిటీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పట్టణ బీఆర్‌ఎస్ మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్ ఖలీల్‌ను ఆదివారం ఏఎంసీ చైర్‌పర్సన్ చింతల జ్యోతి కృష్ణ శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు, తదితరులు ఉన్నారు.

■ నూతన కార్యవర్గం

కోహెడ(హుస్నాబాద్): ప్రెస్‌క్లబ్ ఆఫ్ కోహెడ మండల అధ్యక్షుడిగా తలారి అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నూతన కమిటీని ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షుడిగా వకుళాభరణం భానుప్రకాశ్, ప్రధాన కార్యదర్శిగా వడ్డేపల్లి ప్రకాశ్, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులుగా పలువురు ఎన్నికయ్యారు.

■ మట్టి వినాయకుల పంపిణీ

వర్గల్(గజ్వేల్): రసాయన రహిత మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ అధ్యక్షుడు బాబుగౌడ్ అన్నారు. ఆదివారం వర్గల్‌లో క్లబ్ తరఫున మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

'మాదిగ ఉద్యోగులు ఏకం కావాలి'

సిద్దిపేటరూరల్: ఎస్సీ వర్గీకరణకు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటంలో మాదిగ, ఉపకులాల ఉద్యోగులు ఏకం కావాలని రాష్ట్ర మాదిగ ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి అన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలనే డిమాండ్‌తో కలెక్టరేట్ వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాటికి ఆరో రోజుకు చేరుకున్నాయి. ఈసందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన మాట కోసం పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఫ్, ఎమ్మార్పీఎస్ నాయకులు, శ్యామల, కొడరి నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాప్రతినిధులను అవమానించడం సరికాదు'

మద్దూరు(హుస్నాబాద్): జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాస్‌గౌడ్ ప్రజాప్రతినిధులకు ఎలాంటి సమాచారం అందించకుండా మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఎగురవేసి వెళ్లడం ప్రజాప్రతినిధులను అవమానించడమేనని వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమలత మల్లేశం అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ.. ఎంపీపీ కార్యాలయానికి రాకుంటే వైస్ ఎంపీపీ అయిన తనకు సమాచారం ఇవ్వలేదని మండిపడ్డారు. ప్రోటోకాల్ పాటించని ఎంపీడీఓపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ అంశంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఆమె వెంట ఎంపీటీసీలు రాజేశ్వర్‌రెడ్డి, కనుకమ్మ, తదితరులు ఉన్నారు.

బీసీలకు అండగా ప్రధాని మోదీ



మోదీ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): బడుగు, బలహీనవర్గాలకు అండగా ప్రధాని నరేంద్రమోదీ ఉంటున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం ప్రధాని మోదీ విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టిన సందర్భంగా మోదీ ఫ్లెక్సీకి సిద్దిపేట పట్టణంలో క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పత్రి శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్, యాదగిరి, కిషన్, స్వామి, నరేష్, వెంకటేశం, కృష్ణయ్య పాల్గొన్నారు. అలాగే జిల్లావ్యాప్తంగా మోదీ జన్మ దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

అ'పూర్వ' సమ్మేళనం



ఉపాధ్యాయులతో విద్యార్థులు

గజ్వేల్‌రూరల్: మండల పరిధిలోని కొడకండ్లలో 2005–06 విద్యా సంవత్సరంలో పదోతరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈసందర్భంగా ఆదివారం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం ఒకరినొకరు ఆప్యాయతగా పలకరించుకుంటూ తాము చదువుకున్నప్పటి రోజులను గుర్తు చేసుకున్నారు.